## గోకవరం పాఠశాల ముందు మురికి సామ్రాజ్యం... పిల్లల భవిష్యత్తు మురికి కాలువలో....!

### ప్రార్థన చేసే చర్చి ముందు, విద్య నేర్పే బడి ముందు దుర్వాసన.. ఇదేనా స్వచ్ఛ భారత్?

**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 06:**–ఒకవైపు దేవుని ప్రార్థనలు,మరోవైపు పిల్లల పాఠాలు మధ్యలో మాత్రం ముక్కు మూసుకుని కూడా నడవలేని మురికి డ్రైనేజీ కాలువ.ఇదీ తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండల కేంద్రం పరిస్థితి పాలకులు, అధికారులు చెప్పే స్వచ్ఛ భారత్ మాటలు కాగితాలకే పరిమిత మయ్యాయనడానికి ప్రత్యక్ష సాక్ష్యమే ఈ ఫోటో.



**ఐదు గ్రామాలకు ఇదే దారి – రోజూ నరకం చూడాల్సిందే**

గోకవరం నుండి రంపఎర్రంపాలెం వెళ్లే ప్రధాన రహదారి ఇది. ఈ దారి గుండా రోజూ ఐదు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. గోకవరం గ్రామంలోని మొత్తం మురుగునీరు వచ్చి ఇక్కడే నిలిచిపోతుంది. ఎటు వెళ్లడానికి దారి లేక రోడ్డు మొత్తం చెరువులా మారింది. ప్లాస్టిక్ కవర్లు, చెత్త, మురుగు నీరు కలిసి తీవ్ర దుర్వాసన వస్తోంది. దోమలకు అయితే ఇది స్వర్గధామంగా మారింది.

**ఒకవైపు దేవుడు – మరోవైపు భవిష్యత్తు – మధ్యలో మురికి**

ఈ మురికి కూపానికి కేవలం 5 మీటర్ల దూరంలోనే రెండు ముఖ్యమైన ప్రదేశాలు ఉన్నాయి.

చర్చి ఈ చర్చికి వారంలో మూడు రోజులు సుమారు 500 నుండి 600 మంది భక్తులు వస్తారు. ఆడవారు,చిన్నపిల్లలు,వృద్ధులు ఈ మురికి నీటిని దాటుకుంటూ ప్రార్థనకు వెళ్లాల్సిన దుస్థితి.

ద్రోణ పబ్లిక్ స్కూల్: ఇక్కడ నర్సరీ నుండి పదో తరగతి వరకు సుమారు 150 నుండి 200 మంది పిల్లలు చదువుకుంటున్నారు. స్కూల్ అంటే పూల మొక్కలు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి. కానీ ఇక్కడ స్కూల్ గేటు తీయగానే మురికి కాలువ దుర్వాసన పిల్లలకు స్వాగతం పలుకుతోంది. ఆ పసి మనసులకు చదువుపై ధ్యాస ఎలా ఉంటుంది.

**ఇప్పటికే నలుగురు చిన్నారులు బలి.. మరో విషాదానికి ఎదురుచూద్దామా?**

గత నెలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పారిశుద్ధ్య లోపం, కలుషిత ఆహారం కారణంగా ఫుడ్ పాయిజన్ అయి నలుగురైదుగురు పాఠశాల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారనే వార్తలు మనం చూశాం. అయినా అధికారుల్లో చలనం లేదు. గోకవరం పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రత్యేక అధికారి కనీసం ఈ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. బ్లీచింగ్ చల్లడం, దోమల మందు కొట్టడం అనేది అసలే లేదు.

పారిశుద్ధ్య నిర్వహణపై సమాధానం దొరకని ఎన్నో ప్రశ్నలు ఇప్పుడు ఇక్కడ వాతావరణాన్ని చూస్తే అందరికీ కలుగుతున్నాయి దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా జిల్లా పంచాయతీ అధికారి పై ఉందని పలువురు అంటున్నారు.

పాఠశాల ఎదురుగా ఇంత మురికి ఉంటే స్కూల్ యాజమాన్యం ఎందుకు ప్రశ్నించడం లేదు..?

ప్రజారోగ్య శాఖ అధికారులు ఏం చేస్తున్నారు..?

–పంచాయతీకి వచ్చే పారిశుద్ధ్య నిధులు ఏమవుతున్నాయి..?

–రేపు ఏ చిన్నారికైనా డెంగ్యూ, మలేరియా సోకి జరగరానిది ఏదైనా జరిగితే పోతే దానికి ఎవరు బాధ్యులు అంటూ పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకుని, ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## నేడు యధావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 6:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిలోని సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 7న జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో, మున్సిపల్, మండల స్థాయిలో సంబంధిత కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రభుత్వ కార్యాలయాల పని దినాల్లో కూడా అర్జీలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో అర్జీల రూపంలో సమర్పించి పరిష్కారం పొందాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు క్షేత్రస్థాయిలోని తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఆర్డీవోలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు కార్యాలయాలకు నేరుగా వచ్చి అర్జీలు సమర్పించడంతో పాటు మీకోసం వెబ్‌సైట్ ద్వారా కూడా తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు నమోదు చేయడంతో పాటు, వాటి ప్రస్తుత పరిష్కార స్థితిని కూడా తెలుసుకోవచ్చని సూచించారు. పీజీఆర్ఎస్, మీకోసం ద్వారా సేవలు పొందిన ఫిర్యాదుదారులు ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. ప్రజల నుంచి అందే అభిప్రాయాల ఆధారంగా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 నంబర్ ద్వారా 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని



కలెక్టర్ కీర్తి తెలిపారు. ప్రజలు తమకు అందుబాటులో ఉన్న వివిధ సేవా మార్గాలను సద్వినియోగం చేసుకుని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.



## వినాయక మండపాల ఏర్పాటుకు ఉచిత అనుమతులు

- అనుమతుల కోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు
- నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలి
- జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ అమిత్ బర్దార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 6:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీలకు సులభంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుమతులు మంజూరు చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని పోలవరం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలవరం జిల్లాలో వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు పొందేందుకు ఉత్సవ కమిటీలు ఎటువంటి రుసుము, ఫీజు లేదా చలానా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అనుమతుల మంజూరు ప్రక్రియ పూర్తిగా ఉచితమని తెలిపారు.అనుమతుల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా జిల్లా పోలీసు కార్యాలయానికి సమాచారం అందించాలని ఆయన సూచించారు.వినాయక మండపాల ఏర్పాటుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంతర్జాల సేవ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చని ఎస్పీ తెలిపారు. దరఖాస్తుదారులు తమ పేరు, ఉత్సవ కమిటీ వివరాలు, విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం, పోలీసు స్టేషన్ పరిధి, విగ్రహం, మండపం ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, వాహనం వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తు స్వీకరించిన అనంతరం సంబంధిత అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అనుమతి మంజూరైన తరువాత అందజేసే నిరభ్యంతర పత్రం, గుర్తింపు సంకేతాన్ని ముద్రించి మండపం వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ఎస్పీ అమిత్ బర్దార్ ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీలు పోలీసు శాఖ సూచించే నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య విభాగంలో అవినీతి అందత్వం




- ఒకే ఉద్యోగి మూడుసార్లు సస్పెండ్ అయిన లేని చర్యలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన ఆసుపత్రి గా పేరు పొందిన జిల్లా సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్) అవినీతి అక్రమాలకు ఆరోపణలు సర్వసాధా రణమవడం తెలిసిందే. ఆస్పత్రి లో పారిశుద్ధ్యం విభాగం నుంచి సూపర్డెండి ట్ విభాగం వరకు అడుగ డుగునా అవినీతి తాండవి స్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో చాలాసార్లు కొందరు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఎక్సరే,స్కానింగ్, వంటి యంత్ర పరికరాల నిర్వహణలో ఎన్నో అవినీతి ఆరోపణలు వెల్లువెతు తున్నాయి. తాజాగా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య విభాగంలో అవినీతి అందత్వం వెలుగు చూసింది. ఈ విభాగంలో కాంటాక్ట్ బేసిక్ విధానంలో పనిచేసే ఆప్టిమేట్రి టెక్నీషియన్ మహిళ ఉద్యోగిని విధి నిర్వహణలో అక్రమాలవల్ల మూడుసార్లు సస్పెండ్ అయినట్లు తెలుస్తుంది. 2011, 2021, 2023 లలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల జిల్లా ఉన్నత అధికారులు ఈమె ను సస్పెండ్ వేటు వేసినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 25 విభాగాలలో ఎవరూ కూడామూడుసార్లు సస్పెండ్ అయిన సందర్భాలు లేవని ఆస్పత్రి ఉద్యోగులు, సిబ్బంది అంటూన్నారు. కంటి వైద్య విభాగంలో పనిచేసే క్రింది స్థాయి మహిళా ఉద్యోగి మూడుసార్లు సస్పెండ్ గురవడం, వెంటనే మళ్లీ అదే ఆసుపత్రిలో అదే విభాగంలో పోస్టింగ్ తెచ్చుకోవడం వెనక మాయ జాలం ఏమిటని పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. మహిళా ఉద్యోగి వెనుక ఈమె భర్త ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా పనిచేస్తూ తెలంగాణలో ఒక ప్రముఖుడి వద్ద గన్ మెన్ గా వ్యవహరిస్తురని, గుసగుసలు వినిపిస్తు న్నాయి. ఈమె సస్పెండ్ అయినప్పుడల్ల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్థాయిలో సంబంధిత శాఖ ఉన్నత అధికారి స్థాయిలో లాబీయంగ్ చేస్తూ సస్పెన్షన్ ఎత్తివేయంచు కోవడమే కాక తిరిగి అక్కడే పోస్టింగ్ తెచ్చుకోవడం చర్చనీ యాంశంగా మారింది. సాధారణంగా సస్పెండ్ కి గురైన ఉద్యోగిని నిబంధన ల మేరకు వేరే ప్రాంతానికి బదిలీ చేయడం ఆనవా యితీ అని,వీరు స్థానికంగా రాజకీయ పలుకుబడి కలిగిన కుటుంబంతో సన్నిహితులు కావడంతో ఉద్యోగిని విధి నిర్వహణలో లోపాలు కప్పుపుచ్చి తూన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా నయనం ప్రధానం అనే సామెత లాగా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య విభాగంలో పేరుకుపోయిన అవినీతి ,అక్రమాలు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే ఉద్యోగుల, సిబ్బంది వ్యవహార శైలి రోగుల పాలిట అంధత్వానికి దారి తీయవచ్చనే ప్రమాదం నెలకొందని ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సంయుక్తంగా విచారణ జరిపి విధుల్లో నిర్లక్ష్యం వహించే ఉద్యోగుల , సిబ్బంది పై శాఖపరమైన సస్పెన్షన్లు గురైన ఉద్యోగుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిల్లా పరిషత్ పునర్వ్యవస్థీకరణ జాబితాలో గుర్తేడు మండలాన్ని చేర్చాలి

### పంచాయతీరాజ్ ఉన్నతాధికారులకు హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ బాలు అక్కిస వినతి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** పోలవరం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన గుర్తేడు మండలాన్ని జిల్లా పరిషత్, మండల పరిషత్ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జాబితాలో చేర్చాలని హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ బాలు అక్కిస ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్‌లోని 28 జిల్లాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న జిల్లా ప్రజా పరిషత్‌లను పునర్వ్యవస్థీకరించేందుకు పంచాయతీరాజ్ శాఖ ఇటీవల జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 114లో గుర్తేడు మండలం పేరు లేకపోవడంపై ఆయన స్పందించారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు లేఖలు పంపినట్లు తెలిపారు.పోలవరం జిల్లాలోని ఆదివాసీ ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతనంగా గుర్తేడు మండలాన్ని ఏర్పాటు చేసిందని బాలు అక్కిస పేర్కొన్నారు. అయితే ఇటీవల విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులు, ముసాయిదా జాబితాలో గుర్తేడు మండలానికి సంబంధించిన పేరు లేకపోవడం ఆదివాసీ ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు.జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ స్థానాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన జాబితాలో గుర్తేడు మండలాన్ని గుర్తించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని ఆయన ఆరోపించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మండలాన్ని గుర్తించకపోవడం వల్ల అక్కడి ప్రజల రాజకీయ, పరిపాలనా ప్రాతినిధ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని గుర్తేడు మండలాన్ని అధికారికంగా గుర్తించి, దానికి సంబంధించిన జిల్లా పరిషత్, మండల పరిషత్ స్థానాలను సవరించి పునర్వ్యవస్థీకరణ జాబితాలో చేర్చాలని బాలు అక్కిస విజ్ఞప్తి చేశారు.



# గోకవరంలో వినాయక ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన డ్రైవర్స్ కాలనీ యువత

**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 06:**-వినాయక ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు యువత సన్నద్ధ మవుతున్నారు.దీనిలో భాగంగా గోకవరం గ్రామంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీలో నమో చిట్టి వినాయక యూత్ ఆధ్వర్యంలో రాబోయే వినాయక ఉత్సవాలకు పందిరి రాట వేసి, పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించిన విధంగానే ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.కుల, మతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం విధించిన నిబంధనలకు అనుగుణంగానే గ్రామస్తుల సహకారం తో ఈఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు, గ్రామ ప్రజలు అందరూ ఈ ఉత్సవాలలో భాగస్వాములు కావాలని,చిట్టి వినాయక యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు దోసపాటి



సుబ్బారావు, వైకాపా జగ్గంపేట అసెంబ్లీ ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ నాగూర్ వల్లి బాబా, జనసేన యువజన నాయకులు మహిపాల పాండురాజు, నమో చిట్టి వినాయక యూత్ సభ్యులు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లనమ్మకం అభివృద్దిసంక్షేమంపై ప్రచారం

**– ఇచ్చినహామీలకు కట్టుబడి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం**



**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.6:**రెండేళ్లనమ్మకం అభివృద్ధిసంక్షేమంపైకూటమి నాయకులుప్రచారంచేశారు.మండలంలోనిశ్రీరామగిరిగ్రామంలో టిడిపి నాయకులుఅభివృద్ధి సంక్షేమంఅనేకరపత్రాలనుపంపిణీ చేశారు. టిడిపిపార్టీమండలఅధ్యక్షులు బొర్రానరేష్ కుమార్,క్లస్టర్,ఇన్చార్జి వాళ్ళరంగారెడ్డిటిడిపి వాణిజ్యవిభాగంని యోజకవర్గఅధ్యక్షులుబీర కసూర్యప్రకాశరావుఆధ్వర్యంలోఇంటింటికికూటమిప్రభుత్వం రెండేళ్లపాలన అభివృద్ధిసంక్షేమం తోటిముద్రించినకరపత్రాలనుప్రజలకుపంపిణీ చేశారు.ఈసందర్భంగాపార్టీమండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్ క్లస్టర్,ఇన్చార్జి వాళ్ళరంగారెడ్డి మాఎన్నికల్లోఇచ్చినహామీలనునిలబెట్టుకుని అనేక సంక్షేమఅభివృద్ధిపథకాలను ప్రజలకుఅందించిన ఈరెండేళ్లకాలంలోప్రజాసంక్షేమానికి కూటమిప్రభుత్వంపెద్దపీటవేసిందనిఅన్నారు.ఇంటింటికి ప్రజా సంక్షేమాన్నిఅందించటమేలక్ష్యంగా ప్రభుత్వంపని చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు నాళ్లరపుసత్యనారాయణ కోడిసేల దుర్గా రావు పెట్టావెంకన్నబాబు ముత్యాలపోషిబాబు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసి గౌడులు హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

**రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు పొందడమే లక్ష్యం**



**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబరు 6:**రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులు, అవకాశాలను పొందడంలో ఆదివాసి గౌడులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల ఆదివాసి గౌడుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కోసం ఆదివాసి గౌడులంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఆదివారం గంగవరంలో ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల ఆదివాసి గౌడుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తరతరాలుగా మన్యంలో జీవనం సాగిస్తున్న ఆదివాసి గౌడులకు రాజ్యాంగం కల్పించిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ఐక్యతతోనే తమ హక్కులను సాధించుకోగలమని పేర్కొన్నారు.ఆదివాసి గౌడులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హక్కులపై అవగాహన పెంచుకుని వాటి సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి గౌడులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. హక్కుల సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆదివాసి గౌడ అధ్యక్షుడు మట్ట రామ్మూర్తి గౌడు, పశ్చిమగోదావరి జిల్లా ఆదివాసి గౌడ అధ్యక్షుడు కొప్పుల నాగరాజు గౌడు, పోలవరం ఏజెన్సీ ఏరియా గౌడు సంఘం అధ్యక్షుడు నాయుడు సత్యనారాయణ గౌడు, కొప్పుల దుర్గారావు గౌడు, వేముల వెంకటేశ్వరరావు గౌడు, కార్యదర్శి నందూరి సూర్యభాస్కర్, గూడవల్లి ప్రభాకర్, పలువురు నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరం





## 165 మంది రోగులకు వైద్య సేవలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 165 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ అమల్దాసు రాజా రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సేవలు, సూచనలు అందించారు.శిబిరంలో పాల్గొన్న రోగుల్లో 78 మందికి రక్త పరీక్షలు, 13 మందికి థైరాయిడ్ పరీక్షలు, ఒకరికి ఈసీజీ పరీక్ష, 12 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.వైద్య శిబిరానికి హాజరైన రోగులు, వారి సహాయకులకు అన్నదానం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, రామకృష్ణ మిషన్ సిబ్బంది, వాలంటీర్ గిరిరాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి యువకుల అరుదైన ఘనత



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 6 :** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అరుదైన ఘనత సాధించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డు సొంతం చేసుకుని గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. బ్లాక్ బెల్ట్ మూడవ డాన్ కె.లావరాజు 2005లో ఒకే నవ మార్షల్ ఆర్ట్స్ సంస్థ నుండి కరాటే శిక్షణ ప్రారంభించి, 2008లో బ్లాక్ బెల్ట్ మొదటి డాన్, 2017లో రెండవ డాన్, 2026లో ప్రతిష్టాత్మక మూడవ డాన్ సాధించాడు. ప్రస్తుతం ఎంతోమందికి కరాటే శిక్షణ ఇస్తూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆడపిల్లలకు ఆత్మరక్షణ శిక్షణ అందిస్తున్నాడు. వై. శ్రీను 2008లో ఒకే నవ మార్షల్ ఆర్ట్స్ సంస్థలో కరాటే శిక్షణ ప్రారంభించి, 2017లో బ్లాక్ బెల్ట్ మొదటి డాన్ సాధించాడు. ప్రైవేట్ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోని ఆడపిల్లలకు ఉచితంగా ఆత్మరక్షణ తరగతులు నిర్వహిస్తూ సేవ చేస్తున్నాడు. వీరిద్దరినీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ నుండి 8.7 కోట్లు అందజేత



**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 6;** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య సేవలు కు పోలవరం నియోజకవర్గం లో 8 కోట్ల 73 లక్షల రూపాయలు చెక్కులు అందజేసినట్లు బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇచ్చినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు, టీ నర్సాపురం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, పోలవరం మండలాల నుండి ఇప్పటివరకు 260 మందికి చిక్కులు అందజేశారు. ప్రజల ఆరోగ్యం కోసం మరింత శ్రద్ధతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పోలవరం నియోజకవర్గం తరపున ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక.. రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొడ్డు సమక్షంలో



**సీతానగరం, పెన్ పవర్, సెప్టెంబర్: 06:**రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలంలోని ముని కూడలి గ్రామానికి చెందిన సుమారు 30 మంది వైసీపీ కార్యకర్తలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జ్ మరియు రుడా చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సమక్షంలో ఆదివారం టిడిపిలోకి చేరారు.యాలమాటి వెంకటేశ్వరరావు, మాడుగుల నాగభూషణం, రాయవరపు రత్న ప్రకాష్, బుంగపెద్ద తాతారావు, తదితరులులకు కండువా కప్పి టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రజాసేవే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి నా సహకారం అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గెద్దం తిమ్మారావు, మాజీ సర్పంచ్ అరవెల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ సానేపల్లి వెంకట రామారావు, యాలమాటి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు గద్దె వెంకటకృష్ణ చౌదరి, ఓబులు నేని కృష్ణ చైతన్య, కాంద్రు శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# అర్హత కలిగిన వారు వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తు చేసుకోండి.. అడ్డతీగల ఎంపీడీవో కుమార్..



**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 06;** రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ విధి విధానాలు ఖరారు చేయడం జరిగినది అని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 07 నుండి 16 వరకు దరఖాస్తు చేయవచ్చు అని, ఎవరైతే అర్హులు ఉన్నారో వారు సచివాలయం ద్వారా, డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పెన్షన్ అప్లికేషన్ లను నమోదు చేసుకోవచ్చు అని, సదరు అర్జీదారులు పెన్షనునమోదు చేసినట్టుగా రసీదు తీసుకోవలని ఎంపీడీవో తెలిపారు. అడ్డతీగల మండలంలోని అన్ని గ్రామ సచివాలయం లోని సిబ్బంది పెన్షన్ అప్లై చేయడానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీవో కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## వేటమామిడి లో బీజేపీ మండల పదాధికారుల సమావేశం...



**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 06;** అడ్డతీగల మండలం వేటమామిడి లో బీజేపీ మండల పదాధికారుల సమావేశం ఆదివారం నిర్వహించారు. మండల అధ్యక్షులు కురుసం. రాజబాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ .స్వప్న కుమారి హాజరయ్యారు. పార్టీ సంస్థాగత విషయాలు, పార్టీ బలోపేతం మరియు కార్యకర్తల బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు.

బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులై సుమారు 20 మంది బీజేపీ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి రాష్ట్ర కార్యదర్శి ఈ .స్వప్న కుమారి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుండ్ల. కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బాదం. మోహన్ , జిల్లా కార్యదర్శి ముత్యాల.విష్ణుమూర్తి,ఓ.బీ.సీ మోర్చా ఉపాధ్యక్షులు ఆవాల. దుర్గారావు , ఓ.బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి.సూర్యచంద్రరావు , మండల పదాధికారులు మరియు బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం -- ప్రజాసేవే పరమావధి.

భారత్ మాతా కీ జై!

వందే మాతరం!

# ఉపాధ్యాయులకు సత్కారం






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 06 :**తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ భవనంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు తెలుగు సాహితీ సమాఖ్య అధ్యక్షులు జంగా శ్రీనివాస రామారాయ్ అధ్యక్షత వహించారు. తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి శశికళ, పెంటపాడు మండల విద్యాశాఖ అధికారి టివి రామకృష్ణ,, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ గట్టిం మాణిక్యాలరావు పాల్గొని ప్రసంగించారు .సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శమని ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి అడుగుజాడల్లో పయనించాలని వక్తలు పేర్కొన్నారు. సభలో సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసుపులేటి రామచంద్రరావు, పూర్వ అధ్యక్షులు మండా బ్రహ్మాజీ , ఫైలు శ్రీనివాసరావు, అపుస్మా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, కొట్టే కోటారావ్ తదితరులు మాట్లాడారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.

వాసవి ఇంజనీరింగ్ కళాశాల గణిత అధ్యాపకులు వేమూరి శ్రీనివాసరావు , కడకట్ల డాక్టర్ కోడె వెంకట్రావు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇ.వి. కృష్ణారావు , కొమ్ముగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసం వీర వెంకట సత్యనారాయణమూర్తి, అల్లంపురం స్కూలు ప్రధానోపాధ్యాయురాలు జి. సత్యవతి, మౌంజిపాడు స్కూలు ప్రధానోపాధ్యాయులు డి. నాగేశ్వరరావు, అల్లంపురం స్కూలు ప్రధానోపాధ్యాయురాలు మంగతాయారు, ప్రభుత్వ ఉపాధ్యాయులు షేక్ బాజీ

గూడెం మండలం జగన్నాధపురం ఎంపీపీ ఎస్ స్కూలు ఉపాధ్యాయులు ఎన్. రాధా కుమారి , మోదుగగుంట సత్యశ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ పిఆర్ వనిత , విజ్ఞాన వికాస స్కూలు వైస్ ప్రిన్సిపాల్ గురువు లక్ష్మీ సుజాత , భాగ్యలక్ష్మి పేట సన్ షైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గొర్రెల వెంకట శ్రీనివాసులు , రామారావు పేట పూర్ణోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ పచ్చిపాల వెంకటరమణ అనంత లక్ష్మి తదితరులను సత్కరించారు.

# వనిత లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం..



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 06:**మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి లయన్స్ గవర్నర్ లయన్ డాక్టర్ డి. సుబ్బారావు. ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండడం శుభ సూచకం అని సేవరంగం లో కూడా పోటీ పడటం బడుగు బలహీన వర్గాలకు సహకారం అందివ్వడం

కుటుంబశ్రీ కు అన్ని తానై సేవలు అందివ్వాడమే కాకుండా సమాజానికి కూడా మేమున్నాం అంటున్నా వనితలకు వందనం అని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ దశక సుబ్బారావు అన్నారు స్థానిక బుద్దాల ఫంక్షన్ హాల్ లో డైమండ్ లయన్స్ క్లబ్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రిజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు ఏర్పాటు చేసిన వనిత లయన్స్ క్లబ్ నూతన క్లబ్ ని ప్రారంభించిన ఎం డి. జి యల్ టి శ్రీశాంతి మాట్లాడుతూ డాక్టర్స్ టీచర్స్ న్యాయవాదులు సామాజిక సేవకులు తో ఏర్పాటు చేసిన ఈ క్లబ్ జిల్లా లో మరిన్ని సేవలు చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు యల్ సి ఐ ఫ్ చైర్మన్ కాకరాల వేణుబాబు.. క్లబ్ సభ్యులు కు విధి విధానలు తెలియచేసారు ఉప గవర్నర్ లు సూర్యనారాయణ రాజు వెళ్ళంకి సత్య స్వరూప్ పీడీజీ గట్టిం మాణిక్యాల రావు చుక్కా అవినాష్ రాజు లు లయన్ సరస్వతి సుబ్బారావు లు సభ్యులు కు పిన్స్ అందించారు క్లబ్ అధ్యక్షుడు చెన్నారెడ్డి సతీష్ సభకు స్వాగతం పలికారు వనిత లయన్స్ క్లబ్ అధ్యక్షులు కిలపర్తి కావ్య సెక్రెటరీ కాళ్ళ అరుణకుమారి.. పద్మావర్మ.. చింతలపాటి లక్ష్మి.. మల్లిపూడి కనక దుర్గా కొల్లి రామావతి. శ్రీ పేరి కామేశ్వరి. ఇంద్ర వాణి లలిత. లక్ష్మి దేవి సీతాళం. రామాకుమారినూకల దుర్గ కొత్త సుభద్ర. కొత్త ఉమా మహేశ్వరీ తదితరులు ప్రమాణం చేశారు డీసీయస్ యల్ వెంకటేశ్వరరావు. కుర్మా శ్రీనివాస్ పుట్టా విజయశ్రీ తదితరులు మాట్లాడారు. మహిళ లకు చీరలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు ని సన్మానం చేశారు. సమాన సత్తిబాబు. బత్తుల ప్రసాద్ కోటి విజయ్ కిషోర్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది...

ఆరుగలను చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 06:**ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని అలాంటి త్యాగానికి ప్రత్యేకగా నిలిచిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ లో పాల్గొనడం తన అదృష్టమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి సమాజం అభివృద్ధి చెందిందని అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. చాకలి ఐలమ్మను ముందుగా గుర్తుచేసి స్మరించుకున్న వ్యక్తి జనసేన ని పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పినప్పుడే ఆమె జీవిత చరిత్ర స్టడీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన రజక సంఘానికి రూ 10,000 విరాళం అందించారు. మాజీ ప్రెసిడెంట్ నూకల బుల్లియ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరసిం సోమేష్, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోరజక సంఘ గ్రామ అధ్యక్షులు పంగిడి ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు పంగిడి శివ సుబ్రహ్మణ్యం, నాయకులు కోలమూరి శ్రీనివాసు, అత్తిలి పోసుబాబు, పంగిడి పోసయ్య, ఆట్రగడ వెంకటేశు, ఆవిడ ఏడుకొండలు, ఆట్రగడ నరేష్, పంగిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రాతినిధ్యం పెంచుకోవాలి



బిజెపి సీనియర్ నేత మట్టా మంగరాజు

**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 06:-** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పోటీ చేసి అధిష్టానానికి బహుమతి గా మనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మట్ట మంగరాజు పిలుపు నిచ్చారు.

ఆదివారం సాయంత్రం గోకవరం లో బిజెపి సీనియర్ నాయకులు బత్తుల వెంకన్నబాబు నివాసంలో గోకవరం మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర అధ్యక్షతన గోకవరం మండల బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది.మండల ఇన్చార్జి పెండెం సత్యనారాయణ పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించారు.ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు మట్టా మంగరాజు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక వార్డు సభ్యుడైనా బిజెపి కార్యకర్త ఉండాలని అదేవిధంగా ప్రతి మండల పరిషత్ లో బిజెపి ఎంపీటీసీ సభ్యులు ఉండాలని ప్రతి జిల్లా పరిషత్ లో బిజెపి జడ్పిటిసి సభ్యులు ఉండాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తుందని కనుక పోటీ చేయడానికి ఉత్సాహం ఉన్నటువంటి ఔత్సాహికులు తమ వివరాలను అధిష్టానానికి తెలియజేయాలని కూటమి ధర్మంలో భాగంగా పోటీ చేయవలసి ఉంటుందని అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని ఔత్సాహికుల వివరాలు తెలియచేయాలని అన్నారు. గ్రామస్థాయి నుండి స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం పెంచుకుంటేనే పార్టీ బలోపేతం అవుతుందని గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేయాలని ప్రజల మన్ననలు పొంది గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే విధముగా పనితీరును మెరుగు పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, బత్తుల వెంకన్న బాబు, జిల్లా కార్యదర్శి కోనా వెంకట సురేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అడపా దొరబాబు, జిల్లా కౌలు రైతుల విభాగం కార్యదర్శి పిల్లా సత్యనారాయణ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు తొట్టామల్లేశ్వరరావు, తామర్ల రాంబాబు, ఎండపల్లి శివప్రసాద్, పిల్లా కళావతి, కే సంగీత, మండిగ వెంకన్న దొర, కర్రీ సూర్య మణికంఠ, ఉంగరాల ఆది విష్ణు, అడపా సతీష్,దాసరి నరసింహారావు,సబ్బిళ్ళ వెంకట రామారెడ్డి,కుప్పాల వీరబాబు,కుసుమంచి నాగేశ్వరరావు, కామిశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు దరఖాస్తులు

సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో స్వీకరణ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 6:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరు కోసం అర్హులైన వారి నుంచి సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పోలవరం జిల్లా డీఆర్డీఏ పీడీ దాసరి రత్నాకర్ రావు తెలిపారు.అర్హులైన దరఖాస్తుదారులు సంబంధిత స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రైస్ కార్డు లేదా ఆదాయ ధ్రువపత్రంతో పాటు సంబంధిత పింఛన్ కేటగిరీకి అవసరమైన ప్రత్యేక ధ్రువపత్రాలను జత చేయాలని తెలిపారు.దరఖాస్తు సమయంలో ఈ-కేవైసీ పూర్తి చేసి ఉండాలని, ఆన్‌లైన్‌లో నమోదు అనంతరం సిస్టమ్ ద్వారా జారీ అయ్యే రసీదును తప్పనిసరిగా పొందాలని సూచించారు. దరఖాస్తు చేసినంత మాత్రాన పింఛన్ మంజూరు కాదని, అర్హత పరిశీలన, భౌతిక తనిఖీ, శాఖాపరమైన పరిశీలన అనంతరం రాష్ట్రస్థాయిలో తుది మంజూరు జరుగుతుందని స్పష్టం చేశారు.వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, సంప్రదాయ చెప్పుల తయారీదారులు, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు తదితర అర్హులైన వర్గాలు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని పీడీ దాసరి రత్నాకర్ రావు కోరారు.సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, ఈ-కేవైసీ ప్రక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అర్హత, భౌతిక తనిఖీ, శాఖాపరమైన పరిశీలన పూర్తిచేసి అర్హులైన దరఖాస్తులను రాష్ట్రస్థాయి తుది మంజూరు కోసం పంపనున్నట్లు పేర్కొన్నారు.

## గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు శ్యామల వెంకటరెడ్డి



**మన్యం మరువని మరో అల్లూరి. కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి**

**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** చింతూరు ఏజెన్సీ మన్య ప్రాంతంలో గిరిజన ప్రజల కోసం నిరంతరం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి 30వ వర్ధంతిని ఆదివారం ఏడుగురాళ్లపల్లిలోని సీపీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో సీనియర్ సీపీఎం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి ఎస్కే షాజహాన్ మాట్లాడుతూ. గిరిజనులకు అండగా నిలిచి, వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి శ్యామల వెంకటరెడ్డి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. మల్లంపేట వంటి మారుమూల ప్రాంతాలకు బీటీ రోడ్డు, ఆర్టీసీ బస్సు సౌకర్యాలు, సిబ్బందికి భోజన వసతి వంటి సౌకర్యాల కల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. పోడు భూముల పట్టాలు, తునికాకు బోనస్, వెదురు కార్మికుల న్యాయమైన కూలీల కోసం శ్యామల వెంకటరెడ్డి ధైర్యంగా ఉద్యమించారని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజల్లో చైతన్యం కోసం కృషి చేసిన ఆయనను 1996 సెప్టెంబర్ 6న పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. శ్యామల వెంకటరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పోరాట స్ఫూర్తి, తెగింపు, ధైర్యసాహసాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. తొలుత సీనియర్ నాయకులు కోటేశ్వరరావు సీపీఎం పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం శ్యామల వెంకటరెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లం సుబ్బమ్మ, పొడియం లక్ష్మణ్, చింతా రాంబాబు, సవలం కన్నయ్య, పల్లపు పెద్దరాములు, సోడి దుర్గారావు, మడివి రాజేష్, సవలం దేశయ్య, ఆసు గణేష్, కోటేశ్వరరావు, పి. సుబ్బారావు, జయలక్ష్మి, ప్రియాంక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం. బీజేపీ





**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే గ్రామస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట సుప్రజ పిలుపునిచ్చారు. చింతూరు మండల బీజేపీ అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించిన మండల పదాధికారులు, మండల కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి, వారిని పార్టీతో అనుసంధానం చేయాలని కార్యకర్తలకు సూచించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రజాదరణ, అర్హత ఉన్న నాయకులు, కార్యకర్తలను ముందుగానే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ సిద్ధంగా ఉండేలా గ్రామస్థాయిలో కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు మాట్లాడుతూ.. మండలంలోని అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కొత్త పింఛన్ల కోసం స్థానిక సచివాలయంలో దరఖాస్తులు చేసుకునేలా పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందేలా కృషి చేయాలని సూచించారు. అక్టోబర్‌లో కొత్త పింఛన్లు మంజూరయ్యే అవకాశం ఉన్నందున అర్హులను గుర్తించి దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని తెలిపారు.
ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే బీజేపీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అని లక్ష్మయ్య రాజు అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ--కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో
సీనియర్ నాయకులు కుప్పుసామి షణ్ముఖం, రవ్వ ఆదమ్మ, శీలం సీతమ్మ, రామారావు, మండల కార్యదర్శి తునికి వీరస్వామి, పరిశీక కామరాజు, ఎస్టీ మోర్చా, యువ మోర్చా అధ్యక్షులు, పరిశీక రంజిత్, నాగులకొండ బాబు, పరిశీక సుమన్, చంద్రయ్య, బాలకృష్ణ, ఓబీసీ ప్రధాన కార్యదర్శి కొమ్ము జి. ఈశ్వరరావు, కోశాధికారి సత్తిబాబు, ఎస్టీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి 120 మంది చేరికలు

- శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** నగరంలోని ఒకటో వార్డు లాలాచెరువు సెంటర్ వద్ద నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమక్షంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో 120 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ కార్యాలయం నుండి కుడుపూడి సత్తిబాబు టిడిపి నాయకులతో కలిసి పాదయాత్రగా కార్యకర్తలు, యువత లాలాచెరువు సెంటర్ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి వేదికపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు టీడీపీలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ, సిద్ధాంతం, ప్రజల పట్ల నిబద్ధత ఉన్నాయన్నారు. పార్టీలో సముచితంగా గౌరవిస్తూ, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్
కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకత్వంపై నమ్మకంతో, కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై కార్యకర్తలు పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సంక్షేమ అభివృద్ధి ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాలరాయుడు, కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకిరామయ్య

# పారిశుధ్య లోపంపై కమిషనర్ ఆగ్రహం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**దివాన్ చెరువు పంచాయతీ పరిధిలో పారిశుధ్య లోపంపై కమిషనర్ రాహుల్ మీనా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య అధికారులతో కలసి దివాన్ చెరువు పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. త్రాగునీరు, పారిశుధ్య లోపం, డ్రైయిన్లలో పూడిక తీయకపోవడం, సిబ్బంది సరిగా స్పందించకపోవటం వంటి సమస్యలను గ్రామస్తులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పారిశుధ్యం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, సిబ్బందిని కమిషనర్ హెచ్చరించారు. రిజిస్టర్లలో సిబ్బంది హాజరుకు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్యలో తేడాలు ఉండటంతో మేస్త్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త నిర్వహణ అధ్వాన్నంగా ఉందని.. ఇకపై ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలన్నారు. ఇరుకు వీధుల్లోకి ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితిలో వ్యర్థాల సేకరణకు రిక్షాలు ఉపయో గించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో 30 టెంపరరీ డస్ట్ బిన్ లను మంజూరు చేశారు. దోమల వ్యాప్తి నివారణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్య అధికారులు, సిబ్బంది నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంహెచ్ఓ వినూత్న, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# కొండప్రాంతంలో మళ్లీ పాముకాటు...



- సమయానికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన శ్రీనివాసమూర్తి
- వైద్యం సమయానికి అందడంతో తమ్మిరెడ్డి కి ప్రాణాపాయం తప్పింది

**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్6.** కొండప్రాంతంలో మళ్లీ పాముకాటు ఘటన చోటుచేసుకుంది. కూటూరు పీహెచ్సీ పరిధి గబ్బిలాలగొంది గ్రామంలో ఈ నెల 4న ఉదయం 8 గంటలకు కెచ్చెల తమ్మిరెడ్డి ఇంటి ఆవరణలో గడ్డి తొలగిస్తుండగా కట్లపాము కరిచింది. విషయం తెలుసుకున్న వైద్యాధికారి డా శ్రీనివాసమూర్తి,ఆశా కార్యకర్త సహాయంతో కొండలు దాటి 1 గంటలోనే బాధితుడిని పీహెచ్సీ కి తరలించారు. 3 రోజుల పాటు చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గతంలో కొత్త కార్మనకొండలో విద్యార్థిని సమ్మక్క ప్రియ పాముకాటుతో 12 గంటలు ఆలస్యమై మృతి చెందిందని గుర్తుచేశారు. కొండ ప్రాంతాల్లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, గ్రామస్థులు వెంటనే వైద్య కేంద్రానికి తరలిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆయన కోరారు.

# ప్రశ్నించే వాళ్ళ గొంతు నొక్కుతున్న కూటమి ప్రభుత్వం




**వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కంపూడి రాజా**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**రాష్ట్రంలో డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ నిర్వహిస్తే జైలు జీవితం తప్పదని చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. స్తానిక ప్రకాష్ నగర్ లోని ఆయన కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో రాజా మాట్లాడారు.
తమ హయాంలో జరిగిన అన్ని పరీక్షలపై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణకు సిద్ధమని చంద్రబాబుకు వైయస్ జగన్మోహన్ సవాల్ పై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.
డీఎస్సీలో అవకతవకలపై రుజువులు బయటకు వచ్చినప్పటికీ కేసు నమోదు చేయకపోవడం బాధాకర మన్నారు. ఇసుక మట్టి మద్యం దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. సీఎం తనయుడు అన్న కారణం చేత విద్య శాఖ మంత్రి పదవి తీసు కుని విద్యార్థుల పాలిట శాపంగా మారారన్నారు. పోలీసు వ్యవ స్థను ఇష్టానుసారంగా వాడుకుంటూ ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, సోషల్ మీడియాలో అకౌంట్లను బ్లాక్ చేయడం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి రెండు న్నర సంవత్సరాలు గడుస్తుందని, తాము యాంటీ సోషల్ ఎలిమెంట్స్ కు పాల్పడి ఉంటే ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గంజాయి బ్లేడ్ బ్యాచ్ల అంటూ తప్పుడు కూతలు కూస్తున్న అసమర్థులు ఆరోపణలకే పరిమితం అన్నారు. జక్కంపూడి కుటుంబం పైన తప్పుడు ఆరోపణలు చేసే వ్యక్తులకు సమాధానం చెబుతామని గుర్తుంచుకోవాలన్నారు.
టిడిపి ప్రభుత్వం చేసే అరాచకాలను, తప్పులను వేలెత్తి చూపితే కేసులు కడుతున్నారని స్పష్టం చేశారు. బర్ల బాబురావు అనే వ్యక్తి పనికిమాలిన వ్యక్తిన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న భయపడేది లేదని రాజా స్పష్టం చేశారు.

# అడ్డతీగల మండలంలో సంచరిస్తున్న పెద్దపులి...



**అడ్డతీగల ,పెన్ పవర్, సెప్టెంబర్ 06**; ఆదివారం అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సాయంత్రం 5 గంటల సమయంలో తిమ్మాపురం శివాలయం సమీపంలో మనుషులు సంచరిస్తుండగానే వారికి కొద్ది దూరం నుండి పులి వెళ్లినట్లు పులిని చూసిన గ్రామస్తులు పరుగులు తీశారని సమాచారం. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. శివాలయం సమీపంలో పులి పాదముద్రలను చూసిన గ్రామస్తులు మేతకు వెళ్లిన పశువులపై పులి ఎక్కడ దాడి చేస్తుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పులి తిమ్మాపురం గ్రామ సమీపంలో సంచరించిందన్న వార్త తో అక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. విషయం తెలుసుకున్న అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ సంఘటనా స్థలనీ సందర్శించి, ఒంటరిగా ఎవరు రాత్రి సమయంలో బయటకు రావద్దని, గ్రామస్తులందరూ అప్రమత్తంగా ఉండాలని సిఐ గ్రామస్తులకు సూచించారు.

# ఎనబై ఏళ్ల వయస్సులోనూ విద్యాసేవలే ధ్యేయం

పదవీ విరమణ చేసి రెండు దశాబ్దాలు దాటినా విద్యాబోధనలోనే పట్నాయక్ మాస్టారు



**గంగవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 6:** ఎనభై ఏళ్ల వయస్సులోనూ ఉపాధ్యాయ వృత్తిపై మమకారంతో, పిల్లలకు విద్యను అందించాలనే తపనతో పదవీ విరమణ చేసి రెండు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలలో విద్యాసేవలు అందిస్తున్న ఎన్.ఎం. పట్నాయక్ మాష్టారు ఆదర్శనీయులని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్నాయక్ మాష్టారి పూర్వ విద్యార్థులు ఆదివారం రాత్రి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ, మండల అధ్యక్షులు కారం బొజ్జిదొర, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎస్.వై. భాషా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వందలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత పట్నాయక్ మాష్టారికే దక్కుతుందని కొనియాడారు.
ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా విద్యారంగానికి సేవలు అందిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయడం ఆయన విద్యాసేవా తపనకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వైఆర్‌కే ప్రసాద్, శేషు, ప్రభాకర్, ఉదయ్, రాజారెడ్డి, గంగవరం యువసేన నాయకుడు మడకం వెంకటరమణ, ఉపాధ్యాయులు పండుదొర తదితరులు పట్నాయక్ మాష్టారిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు.

# వాసవి క్లబ్ వారోత్సవాల్లో జర్నలిస్టులకు ఘన సన్మానం.

వాసవి క్లబ్ సేవలు చిరస్మరణీయం.





**పెన్ పవర్ సెప్టెంబర్ 06 :** పెనుమంట్ర: వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా కలవకుంట్ల చంద్ర సేనగుప్త జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని మార్టేరు పంచగ్రామ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వనంపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, బహుమతులతో సత్కరించారు. సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని వాసవి క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజ సేవతో పాటు జర్నలిస్టులను గౌరవించడం కూడా తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో, నూలి వారి జోన్ సోషల్ పరిధిలో వారోత్సవాల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నడిపల్లి రాజేష్, జోన్ ఛైర్మన్ శ్రీమతి నూలి అన్నపూర్ణ, సభ్యులు కొత్త సత్యనారాయణ మూర్తి, శిరం విశ్వనాథ్, నాగేంద్ర ప్రసాద్, విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ మార్టేరు ప్రెసిడెంట్ గాదె సీత, సెక్రటరీ గాదె శ్రీనివాస గుప్తా, ట్రెజరర్ గాదె స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## మట్టి గణపతిని పూజించు పర్యావరణాన్ని రక్షించును

* కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు వీరంశెట్టి సతీష్



**అంబాజీపేట, పెన్ వర్, సెప్టెంబరు 6:**పర్యావరణం, ప్రకృతి మనకు దేవుళ్లే, వినాయకచవితి పండగ సందర్భంగా ప్రకృతికి, పర్యావరణానికి రసాయనాలతో హాని చేకూర్చే , ప్లాస్టాపారిస్ విగ్రహాలను పూజించి, నిమజ్జనం చేయడం వలన, కాలువలు, నదులు కలుషితమై,నీటిలో మట్టి గట్టిపడుతుంది..జలచరాలు మరణిస్తున్నాయి. ఒక పక్క ప్లాస్టిక్ కలుషితం వలన అనేక జీవ జాతులు మనుగడ లేకుండా పోతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి గణపతిని పూజించి ,నిమజ్జనం చేయడం మన సంస్కృతిలో భాగం, నూరు శాతం కాలుష్యం లేకుండా ,మట్టి నీళ్లలో కలిసిపోతుందని సతీష్ అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి గణపతిని పూజించండని ఆయనకోరారు. స్థానికంగా గ్రామ స్థాయి నుండి సచివాలయాలు ,అవగాహన కల్పిస్తే మంచి ఫలితం ఉంటుంది

## పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి-- సంప్రదాయాలను కాపాడుకుందాం

* మట్టి గణనాథుల తయారీలో చిన్నారులకు ఉచిత శిక్షణ



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 6:** పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ర్యాలిలో చిన్నారులకు మట్టి గణనాథుల తయారీలో ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్యామ్ జాదూగర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో మ్యాజిక్ హౌస్‌లోని అన్నపూర్ణ బాలవికాస్ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారుడు మూర్తి చిన్నారులకు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా వివరించి శిక్షణ అందించారు. చిన్నారులు ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా మట్టి గణనాథులను తయారు చేసుకున్నారు. శిక్షణ అందించిన కళాకారుడు మూర్తిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నారులు తాము తయారు చేసుకున్న మట్టి గణనాథులను చేతబూని గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. “పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాథుని పూజిద్దాం” అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ జాదూగర్ మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా గణేష్ చతుర్థిని భక్తిశ్రద్ధలతో నిర్వహించవచ్చన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల విలువలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ హితమైన ఆచారాలను ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని తెలిపారు.

## కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 6:** కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి జిల్లాలోని సుమారు 123 మంది మిల్లర్లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అసోసియేషన్ అధ్యక్షుడిగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పేకేటి నాగేశ్వరరావు, కొయ్య శ్రీనుబాబు,సంయుక్త కార్యదర్శిగా కొత్త బైరవకృష్ణ, కోశాధికారిగా పెద్దిరెడ్డి రామాంజనేయ (బాబి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు సరఫరా చేసే బియ్యం విషయంలో కాకినాడ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. కాకినాడ పోర్టులో ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒకరిద్దరు చేసే తప్పుల కారణంగా మొత్తం మిల్లర్లపై తప్పుడు సంకేతం వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. కాకినాడ పోర్టు నుంచి బొండం బియ్యం, పచ్చి నూకలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయని రామకృష్ణ తెలిపారు. మిల్లర్ల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణను పలువురు మిల్లర్లు అభినందించి శాలువాలతో సత్కరించారు. అవసరమైతే దీనిని ఇంకా సంక్షిప్తంగా 2--3 పేరాల చిన్న వార్తగా లేదా పెన్ పవర్ పత్రిక శైలిలో కూడా మార్చవచ్చు

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్ -- రెవెన్యూ క్లినిక్






* ప్రతి సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్
* జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో భాగంగా సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం పీజీఆర్ఎస్ -- రెవెన్యూ క్లినిక్‌ను యథావిధిగా నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.రంపచోడవరంలోని స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, సర్వీస్‌కు సంబంధించిన అంశాలు, ఇతర ఉద్యోగ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించేందుకు ఇకపై ప్రతి సోమవారం ప్రత్యేకంగా ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలవరం జిల్లా పరిధిలోని ఉద్యోగుల కోసం ప్రతి సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన ఆధార పత్రాలతో హాజరై అర్జీలు సమర్పించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనల మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

పూర్తి వివరాలతో అర్జీలు సమర్పించాలి

ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు అవసరమైన, అర్హత కలిగిన పత్రాలను జతచేసి అర్జీలు సమర్పించాలని కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు. పీజీఆర్ఎస్‌కు నేరుగా హాజరు కాలేని వారు 1100 టోల్‌ఫ్రీ నంబర్, మీకోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే సమర్పించిన అర్జీల పరిష్కార స్థితి, పురోగతిని కూడా 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ద్వారా కూడా 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉన్న ఈ సేవలను వినియోగించుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కలెక్టర్ కోరారు.

క్యూఆర్ కోడ్‌తో ఫీడ్‌బ్యాక్‌కు అవకాశం

పీజీఆర్ఎస్ సేవలను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించేందుకు జిల్లా, మండల స్థాయి కేంద్రాల్లో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. సేవలు పొందిన అనంతరం ప్రజలు తమ మొబైల్ ఫోన్‌తో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, సేవలపై తమ అనుభవాలు, అభిప్రాయాలను నమోదు చేయాలని ఆయన సూచించారు.

# గోదావరి జోన్ లో బిజెపి బలోపేతానికి జండాల పండగ

మీడియా సమావేశంలో ఎంపీ పురంధేశ్వరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సమన్వయంతో సీట్ల కేటాయింపు జరుగు తుందని ఎంపీ పురంధేశ్వరి అన్నారు.తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రాష్ట్రస్థాయిలో కూటమి పార్టీల చర్చల్లో పాల్గొన్నారన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆదివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏపీలో బిజెపి బలపడాలనేది త పార్టీ ఏజెండా అన్నారు. గోదావరి జోన్ లో ఉన్న ఆరు జిల్లాల్లో పది గంటల్లో 100 జండాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టామన్నారు.

కూటమిలో సీట్ల కేటాయింపులో ఫార్ములా

లేదని సమన్వయం ఉందన్నారు. పేపర్ మిల్లు కాలుష్యం పై ప్రభుత్వం జరిమానా విధించడం శాఖ పరమైన చర్యలు తీసుకోవడం సమంజసమేనన్నారు. రూ. 21 కోట్ల రూపాయల పన్ను కట్టకపోవడం బాధ్యత రాహిత్యమేనన్నారు. ఏ రాష్ట్రానికి అయినా పరిశ్రమలు అవసరమేనని అయితే ప్రజల ప్రాణాలతో, పర్యావరనానికి హాని కలిగిస్తామంటే సహించేది లేదన్నారు. నీ సమావేశంలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర బొమ్మల దత్తు, కృష్ణ వీరాంజనేయులు, శ్రీను రంగుల గోపి తదితరులు పాల్గొన్నారు

# నగరంలో 11, 12, 13 తేదీల్లో పికిల్ బాల్ లీగ్



ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**నగరాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నమన్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆదిరెడ్డి పికిల్ బాల్ లీగ్--2026 సీజన్--1కు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. జె ఎన్ రోడ్డులోని క్వాడ్ జోన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. క్వాడ్‌జోన్ వేదికగా నిర్వహించనున్న ఈ లీగ్‌లో భాగంగా ఈ నెల 11, 12, 13 తేదీల్లో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పికిల్ బాల్ ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల్లో వేగంగా ఆదరణ పొందుతోందని, రాజమహేంద్రవరం కూడా పోటీపడేలా లీగ్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏజ్ లిమిట్ లేకుండా క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లీగ్‌లో విజేతలకు రూ.30 వేల ప్రథమ , రూ.20 వేల ద్వితీయ, రూ.15 వేల తృతీయ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ బహుమతులను భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన స్పాన్సర్‌గా హోమ్ కంఫర్ట్స్ వ్యవహరిస్తోందన్నారు. . నగరంలోని జీఎస్టీ కార్యాలయం వెనుక ఉన్న టెన్నిస్ కోర్టులను ఆధునీకరించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేసామని తెలిపారు. అదనంగా పికిల్ బాల్ కోర్టులను కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నారాయణపురంలోని క్రీడా సదుపాయాలు, గోదావరి పుష్కరాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివిధ క్రీడలకు అవసరమైన వసతులు, జిమ్ తదితర సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం శరవేగంగా కొనసాగు తోందని చెప్పారు. ఎంపీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ ఖేలో ఇండియా నిధుల ద్వారా మోరంపూడి వద్ద రూ.14 కోట్లతో ఎరీనా--2 నిర్మాణం జరుగుతోందని తెలిపారు. రూ.28 కోట్ల ఎరీనా--1 టెండర్ దశలో ఉందని, ఎరీనా--3కు కూడా నిధుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మొత్తంగా సుమారు రూ.54 కోట్లతో మూడు ఎరీనాలతో కూడిన మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పడితే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. తూర్పుగోదావరి జిల్లా విజిలెన్స్ ఎస్పీ నెట్టం రామ్‌కుమార్, టెన్నిస్ క్రీడాకారుడు ఇంద్రరాజు వంటి క్రీడా ప్రతిభావం తులను లీగ్‌కు అనుసంధానం చేయడం క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో షణ్ముక్, యశ్వంత్, రాఘవ తదితరులు పాల్గొన్నారు

